A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 45 శనివారం 12 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

## మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్రంలో

# వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం.

-కోటి మంది అక్కచెల్లెమ్మలకు ఖాతాల్లోకి రూ.1,353.76 కోట్ల వడ్డీ రీయింబర్స్మెంట్

-దిశ కింద రక్షించిన 30 వేల మంది మహిళలు దత్తపుత్రుడికి కనిపించట్లేదా..

-వైఎస్సార్ సున్నా వడ్డీ, అమలాపురం బహిరంగ సభలో సీఎం జగన్



ఆంధ్ర ప్రగతి అమలాపురం ఆగస్టు 11: అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే ధ్యేయంగా.. నా డ్వాక్రా అక్క చెల్లెమ్మలను నిజమైన వ్యాపార వేత్తలుగా మార్చాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం అమలు చేస్తున్నట్లు సీఎం జగన్ ప్రకటించారు. పేద అక్కా చెల్లెమ్మలకు ఆర్థిక సాధికార కల్పించి, వారు చేస్తున్న వ్యాపారాలకు ఊతమిచ్చేలా సున్నావడ్డీకే రుణాలు అందించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరడమే మన ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ వివరించారు.డా. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన వైఎస్సార్ సున్నా వడ్డీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గన్నారు.

2



## మూక దాడికి పాల్పడినా.. మైనర్‌పై అత్యాచారం చేసినా ఇక మరణశిక్షే..

- నేర చట్టాల్లో కేంద్రం సంచలన మార్పులు

బ్రిటీష్ కాలం నాటి భారతీయ నేర చట్టాల్లో సమూల మార్పులకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత%––%2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత%––%2023, ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఏ) స్థానంలో భారతీ సాక్ష్య %––%2023ను తీసుకురానుంది. శుక్రవారం ఈ మేరకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి ఈ బిల్లులను పంపిస్తామని చెప్పారు. "దేశద్రోహ చట్టం రద్దు అయింది. దేశద్రోహం అనే పదం ప్రతిపాదిత చట్టంలో లేదు. భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు హాని కలిగించే చర్యలపై శిక్షించేందుకు సంబంధించి సెక్షన్ 150ని తీసుకొచ్చాం" అని అమిత్ షా చెప్పారు. "ఎవరైనా సరే.. ఉద్దేశపూర్వకంగా మాటల ద్వారా కానీ, రాతల ద్వారా కానీ, ప్రత్యక్షంగా కానీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా కానీ, ఆర్థిక మార్గాలను ఉపయోగించడం ద్వారా కానీ, ఇంకే విధంగానైనా సరే.. వేర్పాటువాద చర్యలు లేదా సాయుధ తిరుగుబాటు చర్యలు లేదా విధ్వంసక కార్యకలాపాలను ప్రోత్సహించడం, భారతదేశ సార్వభౌమాధికారం లేదా ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు దిగితే.. జీవిత ఖైదు, లేదా ఏడేళ్ల జైలు శిక్ష, దాంతోపాటు జరిమానా కూడా విధిస్తారు" అని సెక్షన్ 150లో పేర్కొన్నారు.మూక దాడి (మాబ్ లించింగ్) కేసుల్లో నేరస్థులుగా తేలితే ఉరి శిక్ష విధించాలనే నిబంధనను కూడా కేంద్రం ప్రవేశపెడుతుందని షా చెప్పారు. ఇదే సమయంలో సామూహిక అత్యాచారానికి పాల్పడితే.. 20 ఏళ్ల జైలు నుంచి జీవిత ఖైదు దాకా, మైనర్‌పై అత్యాచారం చేస్తే ఉరిశిక్ష విధించేలా నిబంధనలను పొందుపరిచినట్లు పేర్కొన్నారు."ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాన్ని రద్దు చేస్తాం. అవి బ్రిటీష్ కాలం నాటివి. బ్రిటీషర్ల పాలనను రక్షించుకునేందుకు, బలోపేతం చేసుకునేందుకు ఉద్దేశించినవి. వాటి స్థానంలో తీసుకొచ్చే కొత్త చట్టాలు.. భారత పౌరుల హక్కులను పరిరక్షిస్తాయి" అని అమిత్ షా వివరించారు. "శిక్షలు వేయడం కాదు.. న్యాయం అందించడం కొత్త చట్టాల లక్ష్యం. నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే శిక్షలు విధిస్తారు" అని చెప్పుకొచ్చారు




## సోనియాగాంధే ఏం చేయలేకపోయింది.. జగన్‌ను నువ్వేం చేస్తావ్?

-పవన్ పై రోజా ఫైర్

బ్రో సినిమాను నాలుగు ఆటలు ఆడించుకోలేకపోయిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ అధినేత జగన్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి రోజా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ నిన్నటి మీటింగ్‌లో జగన్‌పై విమర్శలు చేశారని, అమిత్ షాకు చెప్పి జగన్‌ను ఆటాడిస్తానని చెబుతున్నాడని, కానీ తన సినిమాను ఆడించుకోలేక చతికిలపడ్డ జనసేనాని జగన్‌ను ఆడిస్తాడా? అని ఎద్దేవా చేశారు. జగన్‌ను ఆడించడం... ఓడించడం దేశాన్నే గడగడలాడించిన సోనియా గాంధీ వల్లే కాలేదన్నారు.ఈ రాజకీయ ఆటలో నువ్వు అరటిపండు.. అలాంటిది నువ్వేం చేస్తావని ధ్వజమెత్తారు. చంద్రబాబు, పచ్చ ఛానళ్లు ఇచ్చే అబద్దాలు పవన్ మాట్లాడుతారన్నారు. సినిమాల్లో రీమేక్‌లు సక్సెస్ కావొచ్చునేమో.. కానీ రాజకీయాల్లో రీమేక్‌లు సక్సెస్ కావని విమర్శించారు. చంద్రబాబు మాట్లాడిందే పవన్ మాట్లాడుతారని, ఈనాడు, ఆంధ్రజ్యోతిలలో వచ్చిందే చెబుతారన్నారు. జనసేనానికి ఓ జెండా, అజెండా లేవన్నారు.ప్రజారాజ్యం, జనసేన పార్టీలు వచ్చి పదిపదిహేనేళ్లవుతున్నాయని, కానీ నమ్ముకున్న వారి కోసం ఇది చేశామని చెప్పే పరిస్థితి లేదన్నారు. పవన్ మాట్లాడితే చాలు చంద్రబాబుకు ఓటేయమన్నట్లుగా మాట్లాడుతున్నారన్నారు. మీ తల్లిని, మీ కార్యకర్తలను, మీ జనసేన పిల్లసేనల్ని తిడితే కనీసం పట్టించుకోలేదని, కానీ ప్యాకేజీ కోసం లొంగుతారన్నారు. బాలకృష్ణ ఇంటర్వ్యూ కోసం వెళ్తారు... చంద్రబాబు ఇంటికి వెళ్తారు... టీడీపీకి ఓటు వేయమని చెబుతారు.. ఇదేనా రాజకీయం? అన్నారు. దత్తపుత్రుడు ఎలా తయారయ్యాడంటే మొరగమంటే మొరుగుతున్నాడు.. కరవమంటే కరుస్తున్నాడని విమర్శించారు. ఒక వింత జీవిలా తయారయ్యాడన్నారు.

## నా కుటుంబ సభ్యులు ఎన్నికల సమయంలోనే వచ్చి వెళ్తారు: అంబటి రాంబాబు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌పై మంత్రి అంబటి రాంబాబు శుక్రవారం నిప్పులు చెరిగారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని, ఈ యాత్రతో తమకు పోయేదేం లేదన్నారు. లోకేశ్ వికృతమైన మాటలు మాట్లాడుతున్నారని, దిగజారుడు మాటలు సరికాదన్నారు. తెలుగు కూడా సరిగ్గా పలకలేడని విమర్శించారు. ముఖ్యమంత్రి కొడుకుగా మంగళగిరిలో గెలవలేకపోయారని, ముందు అతను ఎమ్మెల్యేగా గెలిచి చూపించాలని సవాల్ చేశారు.తన కుటుంబ సభ్యులు ఎవరూ రాజకీయాల్లో లేరని, ఎన్నికల సమయంలోనే తన సోదరుడు, పిల్లలు, అల్లుళ్లు వస్తారని, ఎన్నికలు పూర్తి కాగానే మళ్ళీ కనిపించరని చెప్పారు. వచ్చే ఎన్నికల సమయంలోను తమ కుటుంబ సభ్యులు ప్రచారం సమయంలో వచ్చి, వెళ్లిపోతారన్నారు. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేసినా అధికారంలోకి రాలేరన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును జగన్ చెడగొడుతున్నారన్న టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యల పైనా అంబటి తీవ్రంగా స్పందించారు. వైఎస్ కేబినెట్లో పనిచేసిన కన్నా ఈరోజు జగన్‌ను విమర్శించడం విడ్డూరమన్నారు. జగన్ తన తండ్రి పేరును నిలబెడుతున్నారన్నారు.



అధికారం ఎక్కడ ఉంటే అక్కడ వాలిపోయే తత్వం కన్నాది అని ఆరోపించారు. మంచి అవకాశం వస్తే రేపు టీడీపీని కూడా వదిలేస్తాడన్నారు.

# తెలంగాణ వారు తన్ని తరిమేస్తే జగన్ ఉత్తరాంధ్రపై పడ్డాడు

## -: పవన్ కల్యాణ్ తీవ్రవ్యాఖ్యలు

చట్టాలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ఆయనే వాటిని ఉల్లంఘిస్తున్నారని, ఇది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. శుక్రవారం జనసేనాని విశాఖలోని రుషికొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. కొండపైకి వెళ్లే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. రుషికొండ వద్దకు నడుచుకుంటూ వెళ్లడానికి జనసేనాని ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. రోడ్డు వద్ద నుండి చూడాలని సూచించారు. దీంతో అక్కడి నుండే పరిశీలించారు. కొండను తవ్వడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చట్టాలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, ఆయనే ఉల్లంఘిస్తే ఎలా? అని ప్రశ్నించారు. విపక్షాలు, ఇతరులు ఎవరైనా శాంతియుతంగా చిన్న నిరసన తెలిపినా అరెస్టు చేస్తారని, కానీ జగన్ ప్రభుత్వం మాత్రం కొండను తవ్వినా ఏం కాదా? అన్నారు. తెలంగాణను ఇలాగే దోపిడీ చేస్తే తన్ని తరిమేశారని, ఇప్పుడు ఉత్తరాంధ్రపై కన్నుపడిందన్నారు. వరదలు, తుపానులు వచ్చినప్పుడు కొట్టుకుపోకుండా రుషికొండ కాపాడుతుందన్నారు. వీరు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను దోచేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులను ఎన్నుకుంటే దోపిడి ఇలాగే ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి ఒక ఇల్లు సరిపోదా? ఇంకా ఎన్ని ఇళ్లు కావాలన్నారు. కిర్లంపూడి లేఔట్ తాకట్టు పెట్టి, ఇక్కడ అవసరమా? అన్నారు. రిషికొండలో నిర్మాణాలకు గ్రీన్ ట్రైబ్యునల్ అనుమతి ఉందా? చెప్పాలన్నారు.ముఖ్యమంత్రి అధికారిక కార్యాలయం కోసం ఇలా చేయాలా? ఓ మూలకు కూర్చోకుండా అద్భుతంగా కనిపించడం కోసం ఇక్కడ ముఖ్యమంత్రి కార్యాలయం కావాలా? అని ప్రశ్నించారు. కిర్లంపూడిలో క్యాంప్ కార్యాలయం పెట్టుకోవచ్చు కదా? అన్నారు. తెలంగాణను దోచింది చాలక ఉత్తరాంధ్ర మీద



పడ్డారన్నారు. ప్రజలు శాంతియుతంగా ఉంటారని చెప్పి, ఉత్తరాంధ్రను దోపిడీ చేయాలనుకోవడం తప్పన్నారు. ఈ అక్రమాన్ని, అన్యాయాన్ని మీడియా కూడా ప్రజలకు చెప్పాలన్నారు. ఈ అక్రమాన్ని తాను వెలికి తీసుకు వస్తున్నానని, తానొక్కడినే చేయడం కాదని, అందరూ ప్రజలకు చెప్పాలన్నారు. ఉత్తరాంధ్రలో దోపిడీ ఆగిపోవాలన్నారు. మూడు రాజధానులు అంటారని, కానీ ఇప్పటి వరకు ఒక్క రాజధానికే దిక్కు లేదన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్రంలో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం.

వైఎస్సార్ సున్నావడ్డీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ఉన్న 9.48 లక్షల డ్వాక్రా సంఘాల్లోని 1,05,13, 365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన రూ.1,353.76 కోట్ల వడ్డీ నిధులను రీయింబర్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్కచెల్లెమ్మల మీద వడ్డీ భారం పడకుండా, వారి తరఫున ఆ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే స్వీకరించి "వైఎస్సార్ సున్నా వడ్డీ" కింద నేరుగా పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం భరిస్తోందన్నారు. ఇవాళ నాలుగో విడతగా.. అందిస్తున్నరూ. 1,353.76 కోట్లతో కలిపి "వైఎస్సార్ సున్నావడ్డీ" కింద ఇప్పటి వరకు అందించిన మొత్తం సాయం రూ. 4,969.05 కోట్లు అని సీఎం జగన్ అన్నారు. ఇప్పటికే మూడు విడతల్లో డబ్బులు జమ చేశామన్నారు.

మన ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేలా, వారి జీవనోపాధి మెరుగుపరుస్తూ.. బహుళ జాతి, దిగ్గజ కంపెనీలు, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంటున్నారని సీఎం జగన్ పేరర్కొన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వం చొరవతో బ్యాంకులలో వడ్డీ రేట్లు తగ్గింపజేయడంతో అక్కచెల్లెమ్మలపై ఏకంగా రూ. 1,224 కోట్ల మేర వడ్డీ భారం తగ్గిందని సీఎం తెలిపారు. ప్రభుత్వ సహకారంతో పశువుల కొనుగోలు, కిరాణా దుకాణాలు, వస్త్ర వ్యాపారాల వంటి వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న 16,44,029 మంది అక్కచెల్లెమ్మలకు నెలకు రూ.7 వేల నుంచి 10 వేల వరకు అదనపు ఆదాయం పెరిగిందన్నారు. అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ.20 వరకు అదనపు ఆదాయం కూడా లభిస్తోందన్నారు.

మన సంక్షేమ ప్రభుత్వంలో వెలుగుతున్న డ్వాక్రా సంఘాలు

గత ప్రభుత్వం హయాంలో 90 లక్షల మంది మహిళలు పొదుపు సంఘాల్లో ఉంటే.. ప్రస్తుతం 1.16 కోట్ల మంది అక్క చెల్లెమ్మలు పొదుపు సంఘాల్లో ఉన్నారని సీఎం జగన్ తెలిపారు. ఈ నాలుగేళ్లలో మహిళల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. అక్కచెల్లెమ్మలు బాగుండాలి, వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదని సంక్షేమ పథకాలు ఇస్తున్నామన్నారు. ఇలాంటి పథకాలు గతంలో ఎప్పుడూ చూసింది లేదు, దేశంలోనే ఎక్కడా అమలు చేసిన దాఖలాలు లేవని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ నాలుగేళ్లలో సంక్షేమ పథకాలతో ఎంత మంచి జరిగిందో సీఎం జగన్ వివరించారు. మహిళలు రాజకీయంగా కూడా ఎదగాలని, నామినేటెడ్ పదవులు, పనుల్లో చట్టం చేసి అమలు చేస్తున్న ప్రభుత్వం మనదని తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడానికి దిశ చట్టం తీసుకొచ్చాం. మహిళలు సాధికారత సాధించాలని బలంగా నమ్మి చేస్తున్న కార్యకరమాలు ఇవన్నీ అని ఆయన పేర్కొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళల్లో ఆత్మస్థైర్యం పెంచడం కోసమే వైయస్సార్ సున్నా వడ్డీ పథకం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 11:
స్వయం సహాయక సంఘ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచడం కోసం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మార్క్ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, జనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక ద్వారా వరుసగా నాలుగో ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం లబ్ది మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మార్క్ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని వీక్షించారు.

ఈ సందర్భంగా మార్క్ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ప్రగతి కోసం.. సున్నా వడ్డీ లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి, రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా



పట్టణం, గ్రామీణంలో ఉన్న 36,626 స్వయం సహాయక సంఘాలకు గాను "సున్నా వడ్డీ" సాయం మొత్తం రూ.48.95 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళ బాగుంటేనే ఇల్లు బాగుంటుందని తద్వారా గ్రామం, రాష్ట్రం, సమాజం బాగుంటుందని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి 90 శాతం పథకాలు మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. గ్రూపులో ఉన్న మహిళా సభ్యులు చిన్న చిన్న వ్యాపారం చేస్తూ పెద్ద, పెద్ద వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు.

మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ బ్యాంకుల నుండి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్కచెల్లెమ్మల మీద ఏ మాత్రం వడ్డీ భారం పడకుండా, ప్రభుత్వమే వారి తరఫున వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద ఆ భారాన్ని భరిస్తుందన్నారు. అనంతరం వరుసగా నాలుగో ఏడాది సంబంధించి "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం క్రింద జిల్లాలోని పట్టణ, గ్రామీణ పరిధిలో 36,626 సంఘాలకు గాను మంజూరయిన రూ.48.95 కోట్ల మొత్తాన్ని లబ్దిదారులకు మెగా చెక్కు రూపంలో అందించారు.

# రాయలసీమ రచ్చబండలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉతికి పారేసిన బైరెడ్డి.

ఆంధ్రప్రగతి బండిఆత్మకూరు ఆగస్టు11:
రాయలసీమలోనే ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులోకి నీళ్లు రాగానే విద్యుత్ ఉత్పత్తి పేరుతో అటు తెలంగాణ తోడేస్తూ నాగార్జున సాగర్ కు తరలించి కృష్ణాడెల్టా ను కాపాడుతూ రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందకుండా శ్రీశైలం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీని కూడా తోడేస్తున్నా జగన్ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రజలు గొంతేమ్మ కోరికలు కోరడంలేదని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ , మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

శుక్రవారం బండిఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ రచ్చబండ జరిగింది.

ఈ రాయలసీమ రచ్చబండ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర, నవళి ప్రాజెక్టులు కడుతోందని, ఈ అక్రమ ప్రాజెక్టుల వల్ల తుంగభద్ర నది నుండి దిగువనకు చుక్కనీరు రాదని రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆ ప్రాజెక్టులు అడ్డుకోండని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రాయలసీమలో 34 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోనే 1951 లో కేంద్ర ప్లానింగ్ కమీషన్ అనుమతి ఇచ్చిన కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై నిర్మాణం చేయకుండా కోస్తాంధ్ర లాభింగ్ తో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టుకొని ఆనాడే రాయలసీమకు తీరని అన్యాయం చేశారని,

70 ఏళ్ల అనంతరం రాయలసీమ ప్రజలు ఎక్కడైతే పోగొట్టుకున్నారో ఆ కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు స్థానంలోనే సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై కేంద్ర ప్రభుత్వం 167కే జాతీయ రహదారి మంజూరు చేసి రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన) సుమారు రూ.1200ల కోట్లతో మంజూరు చేసిందని, ఈ తీగల వంతెన వల్ల రాయలసీమ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మాణం చేస్తే సంగమేశ్వరం వద్ద సుమారు 70 టీఎంసీ ల నీరు నిలిచి శ్రీశైలం ప్రాజెక్టుకు రక్షణగా ఉంటుందని, ఎలాంటి భూసేకరణ అవసరం లేదని, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు, ముచ్చుమర్రి, మల్యాల ఎత్తిపోతల పథకాలకు నీరు అంది రాయలసీమ ప్రజల దాహార్తి తొలగి, కరువు, వలసలు నివారణకు కృషి చేయవచ్చని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడులు ఎంతో సఖ్యతతో ఉంటూ వారి పనులు చేయించుకుంటు ఉన్నారని,

జగన్ కు, చంద్రబాబుకు జన్మనిచ్చిన రాయలసీమ రుణం తీర్చుకునేందుకు ఇద్దరు నేతలు కృష్ణానదిపై తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మాణం చేయాలని, అప్పర్ భద్ర, నవళి ప్రాజెక్టులు ఆపాలని, రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రం రాయలసీమ ఇచ్చిన ప్రతేక నిధులు రాబట్టేలా కృషి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్షనేత చంద్రబాబుల మౌనం రాయలసీమకు శాపంగా మారాయని బైరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

వీరి అసమర్థత, చేతగానితన్నాన్ని ప్రజలకు వివరిస్తూ, నీళ్లు, నిధులు, నియామకాలలో రాయలసీమకు సమాన వాటా కావాలంటూ ప్రజల్లో చైతన్యం కోసం 8 జిల్లాల్లో రాయలసీమ రచ్చబండ నిర్వహిస్తున్నామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వివరించారు.

ఈ కార్యక్రమంలో డా"మీనిగ. రామిరెడ్డి, పార్నపల్లె గ్రామ సర్పంచ్ షేక్. షబ్బీర్ అహమ్మద్, ఎంపీటీసీ మల్లు శ్రీనివాసరెడ్డి, సీమ కృష్ణ, నర్ల వెంకటనారాయణ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రామేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# గడివేముల ఎంఇఓ ఆఫీసులో రికార్డుల పరిశీలన.

అంధ్రప్రగతిగడివేములఆగస్టు11:
గడివేముల మండల విద్యాధికారి కార్యాలయంలో 2017-18 విద్యా సంవత్సరం నుండి 2022-23 వరకు మంజూరైన నిధుల వివరాలు మరియు ఇతర రికార్డులు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6 (1) క్రింద పరిశీలన చేసినట్లు దరఖాస్తుదారుడు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.
ఈసందర్భంగాకె. సతీష్ కుమార్ మాట్లాడుతూ గడివేముల ఎంఇఓ కార్యాలయంలో రికార్డుల పరిశీలనకు దరఖాస్తు చేసుకోగా, నేడు రికార్డుల పరిశీలనకు అనుమతి ఇవ్వగా, రికార్డుల పరిశీలన చేపట్టడం జరిగిందని ఎంఇఓ కార్యాలయం నకు మంజూరైన నిధులలో అనేక తప్పుడు బిల్లులు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

# గాజులపల్లెలో ఘనంగా నా భూమి నా దేశం కార్యక్రమం.

అందప్రగతిమహనంది ఆగస్టు 12:
మహానంది మండల పరిధిలోని గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద సర్పంచ్ చంటి ఆధ్వర్యంలో నా భూమి, నా దేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నా భూమి, నా దేశం శిలాఫలకాన్ని ఏర్పాటుచేసి,వీరులకు వందనం



సమర్పించి,జాతీయ జెండా ఎగురవేశారు.అనంతరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏపీఓ మనోహర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ మొక్కలు నాటించి వాటి అవకశతను గురించి వివరించి, తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి,ఎంపిటిసి నరసింహులు,ఏపివో మనోహర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా చెస్ జట్టు ఎంపిక పోటీలు.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు11:
రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా 13 సంవత్సరాల లోపు ఓపెన్ మరియు బాలికల చెస్ జట్ల ఎంపిక పోటీలు ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలోఈ నెల 15 వ తేదీ మంగళవారం రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా టెక్కే భారతమాత గుడి సమీపంలో ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తిగల క్రీడాకారులు పేర్లు ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:9010451585..
డాక్టర్ రవి కృష్ణ.
నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు.
టోర్నమెంట్ ఆర్గనైజర్:
నెరవాటి కృష్ణ సాయి రోహిత్
నెరవాటి స్కూల్ కరస్పాండెంట్,
ఆనంద్ గుప్తా, టోర్నమెంట్ డైరెక్టర్.
రామ సుబ్బారెడ్డి.
నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం.

## -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి

అందప్రగతి మహానంది ఆగస్టు 11:
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని శనివారం కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్ల మెయింటెనెన్స్ మరమ్మతులలో భాగంగా రెండవ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,అలాగే కూడా ఈరోజు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు రైతులకు త్రీఫేస్ లైను ద్వారా విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలనివిద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.కావున రైతులు, ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# డోన్ నియోజకవర్గంలోని పల్లెపల్లెకు మహర్దశ

### -వెంగళాంపల్లి గ్రామంలో కొత్త రోడ్డు ప్రారంభం -గ్రామ ప్రజలతో మమేకమై గ్రీవెన్స్ స్వీకరణ

### -రెండు కిడ్నీలు కోల్పోయిన ఇద్దరు పోదొడ్డి గ్రామ చిన్నారులకు భరోసా

### -వెంగళాంపల్లి చెరువు పర్యాటకాభివృద్ధి పనుల పరిశీలన -ప్యాపిలి మండలంలో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ఆంధ్ర ప్రగతి ప్యాపిలి ఆగస్టు 11:
వెంగళాంపల్లి, ప్యాపిలి, ఆగస్ట్, 11బీ డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి దారులన్నీ మంచి రహదారులుగా మారుతున్నాయి. 40 ఏళ్లుగా రోడ్డు కోసం చేసిన వృథా పోరాటం నేడు సీఎం జగన్ , మంత్రి బుగ్గన నాయకత్వంలో మహర్దశగా మారాయి. ప్యాపిలి మండలంలోని వెంగళాంపల్లి గ్రామంలో కొత్తగా 2 కి.మీ మేర రూ.కోటి నిధులతో నిర్మించిన రోడ్డును శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. నేషనల్ హైవే-44 నుంచి వేసిన దారిపై ఆ గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. రిబ్బన్ కటింగ్ తో రోడ్డును ప్రారంభించిన అనంతరం, దానికి సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి బుగ్గన ఆవిష్కరించారు. వెంగళాంపల్లిలో "నా మట్టి-నా దేశం" కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భాగస్వామ్యమయ్యారు. త్యాగధనులను స్మరిస్తూ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ 'జనగణమన' జాతీయగీతమాలపించారు. వెంగళాంపల్లిలోని వైఎస్ఆర్సీపీ నాయకులు బాబు ఇంట్లో గ్రామస్థులను కలిసి వారితో ముచ్చటించి వారి గ్రీవెన్స్ ను స్వీకరించారు.అనంతరం వెంగళాంపల్లి గ్రామ సర్పంచ్ రంగస్వామి ఇంటికి మంత్రి బుగ్గన వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. గ్రామ మహిళలు కొందరు మౌలిక సదుపాయాలన్నీ చక్కగా పూర్తి చేస్తున్నారని, తాగునీటి సమస్య కూడా శాశ్వతంగా






పరిష్కరించాలని కోరారు. 3 నెలల్లోగా అందరి సమస్య తీరి ఇంటింటికి నీరందిస్తామని మంత్రి వివరించారు.
అంతకుముందు వెంగళాంపల్లి ఊరికి సమీపంలోని చెరువును పరిశీలించారు. రెండు కిడ్నీలు కోల్పోయిన పోదొడ్డి(పోతు దొడ్డి) గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన భరోసానిచ్చారు. ఇప్పటికే తల్లిదండ్రుల్ని కోల్పోవడం, పైగా వారి పిల్లలిద్దరి రెండు కిడ్నీలు కూడా పని చేయని పరిస్థితుల్లో ఉండడాన్ని ఆ చిన్నారుల అవ్వ మంత్రికి వివరించి కాపాడాలని వేడుకున్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రభుత్వం ద్వారా చికిత్సకు ఆదుకుంటామని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.
ఊరి బయట వెంగళాంపల్లి చెరువు వద్ద జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పర్యటించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని అక్కడ అధికారులను ఆదేశించారు. 68 చెరువులకు నీళ్లు నింపే పథకం ద్వారా ఈ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివృద్ధి చేసిన చెరువులను త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతులమీదుగా నీరు నింపే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, ప్యాపిలి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంగళాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రజాప్రతినిధులారా..!
# ఆత్మవంచన చేసుకోవడం ఇకనైనా మానండి.

### -రాయలసీమ హక్కుల పరిరక్షణకై పోరాటాలు చేయండి.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు11:
రాయలసీమ సాగునీటి ఇబ్బందులను తొలగించుకోవడానికి రాయలసీమ రైతాంగం, జలవనురల శాఖ అధికారులు, రాజకీయ పార్టీలు, రాయలసీమ ప్రజా ప్రతినిధుల కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ ఒక సంక్షిప్త నోట్ ను రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి ఆగష్టు 11, 2023 న సమితి కార్యాలయం, నంద్యాలలో విడుదల చేసారు. ఈ సందర్భంగా బొజ్జా దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ... వై ఎస్ ఆర్ సి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2019 నుండి శ్రీశైలం రిజర్వాయర్ కు వరుసగా 1777, 1767, 1098, 2017 కృష్ణా జలాలు వచ్చిచేరాయని వివరించారు. శ్రీశైలం రిజర్వాయర్ కు రావాల్సిన నీటి పరిమాణం కంటే ఇవి 150 నుండి 400 శాతం అదనంగా వచ్చాయని వివరించారు. ఇంత నీరు శ్రీశైలం రిజర్వాయర్ కు వచ్చినప్పుడు, రిజర్వాయర్ కనీస నీటి మట్టం పైన 60 టి ఎం సీ ల నీటిని క్యారీఓవర్ గా ఉంచాలని చట్టం చెబుతోందని ఆయన వివరించారు. కనీసం నీటి మట్టం పైన క్యారీ ఓవర్ నిలువ చేసి ఉంటే గత నాలుగు సంవత్సరాలుగా వర్షాకాలం ఆరంభం కాకముందే జూన్ 1 నాటికి రిజర్వాయర్ లో 873 అడుగులలో 150 టి ఎం సీ ల నీరు ఉండేదని ఆయన తెలిపారు.
క్యారీఓవర్ రిజర్వుగా నీటిని నిలబెట్టడానికి రాయలసీమ ప్రజా ప్రతినిధులు తోడ్పడాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, ప్రజాప్రతినిధులకు, పాలకులకు విజ్ఞాపన పత్రాలు కూడా ఇచ్చిందని తెలిపారు. శ్రీశైలం రిజర్వాయర్ లో 150 టి ఎం సీ ల నీరు నిలువ ఉండాల్సి ఉంటే బురద మిగిల్చారని ప్రపంచానికి తెలపడానికి, ప్రజా ప్రతినిధులు ఆ దిశగా పనిచేసేలాగా ఒత్తిడి పెంచడానికి సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన ఆరవ వార్షికోత్సవం సందర్భంగా వేలాదిమందితో చేపట్టిన "సిద్దేశ్వరం జల దీక్ష" కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. కానీ రాయలసీమ ప్రజా ప్రతినిధులకు ప్రజా ఘోష వినపడ లేదని, జలదీక్ష కార్యక్రమాలు కనపడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.
రాయలసీమ ప్రజా ప్రతినిధులు అప్పుడే మేల్కొని ఉంటే 2022 - 23 నీటి సంవత్సరాలలో దిద్దుబాటు కార్యక్రమాలు జరిగి ఈ సంవత్సరం వర్షాకాలం ఆరంభానికి ముందుగా జూన్ 1, 2023 నాటికి శ్రీశైలం రిజర్వాయర్ లో 873 అడుగులలో 150 టి ఎం సి లు నీరు ఉండేవనీ, రాయలసీమ ప్రజాప్రతినిధులు నిర్వాకంతో రాయలసీమ రైతాంగం ఈ సంవత్సరం పంట పొలాలకు నీరులేక అలమటించే పరిస్థితి దాపురించిందని ఆయన దుయ్యబట్టారు.
శ్రీశైలం రిజర్వాయర్ నుండి విద్యుత్ ఉత్పత్తి పేరుతో నాగార్జున సాగర్ కు తరలించి అటు తెలంగాణ, ఇటు కోస్తా ప్రాంత ఆయకట్టుకు తరలిస్తున్న, ఆ విషయాలను సాగునీటి సలహామండలి సమావేశంలో ప్రస్తావించకుండా మౌనంగా ఉండటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాయలసీమ ప్రజాప్రతినిధులు రాయలసీమ బతుకుతెరువుకు సంబంధించిన ఈ కీలకమైన అంశాలను సాగునీటి సలహా మండలి కార్యక్రమంలో ప్రస్తావించకుండా



కుందూ నదికి నీరు, చెరువుల రిపేరి, కాలువ గట్లు బలోపేతం, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు అంశాలను లేవనెత్తడం రాయలసీమ సమాజాన్ని మభ్యపరచడమేనని అన్న భావనను రాయలసీమ వాసులు వ్యక్తపరుస్తున్నారు అని తెలిపారు.
ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా రోడ్లపైకి వచ్చి పోరాటం చేసి విద్యుత్ ఉత్పత్తి పోరుతో నాగార్జున సాగర్ కు తరలించడాన్ని ఆపాలని డిమాండ్ చేసారు. అన్ని రాజకీయ పార్టీలు రాయలసీమ బాసటగా నిలబడాలని విజ్ఞప్తి చేసారు. రాయలసీమ ప్రజలు పార్టీలకు అతీతంగా రాయలసీమ భవిష్యత్తు అంశంపై ఏక గొంతుకతో పోరాడాలని విజ్ఞప్తి చేసారు. జల వనరుల శాఖ అధికారులు రాయలసీమ సాగునీటి సమస్యలు పరిష్కారాలపై తమ అభిప్రాయాలను పాలకులు ముందు స్పష్టంగా పేర్కొని రాయలసీమ సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## తెలుగుదేశంతోనే మహిళా సంక్షేమం సాధ్యం.

అంధ్రప్రగతి గిద్దలూరు ఆగస్టు11:
ప్రకాశం జిల్లా, గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పట్టణంలోని నల్లబండబజార్, 17వ వార్డులో మినీ మెనీఫెస్టోలోని మహాశక్తి పథకం ద్వారా మహిళల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి పథకంలోని అంశాలను పట్టణ మహిళా నేతలు వివరించారు. దీపం పథకం ద్వారా ప్రతీ మహిళకు యేటా 3 సిలిండర్లు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 15 వందల రూపాయలు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న పిల్లలందరికి యేటా 15 వేలు ఇవ్వటం జరుగుతుందని ఇంటింటికి వెళ్ళి మహిళలకు వివరించారు. తెలుగుదేశం హయాంలోనే మహిళా సంక్షేమం సాధ్యం అని, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, రాబోవు ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం అశోక్ రెడ్డి గారిని గెలిపించుకొని తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు బొంతా లక్ష్మీదేవి, చిటికెన లలిత, ఆవుల లక్ష్మీదేవి, వేనమ్మ, వరలక్ష్మి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గోన్నారు.

# సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడి తగ్గుతుంది.

అంధ్రప్రగతి మహానందిఆగస్టు11:
రైతులు పంట పొలాల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడి తగ్గుతుందని మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. పంట పొలాలను పరిశీలించి అక్కడే రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రారంభంలో విత్తనాలు విత్తేముందు కానీ నారుమల్ల పెంపకానికి పెంపకానికి ముందు విత్తన శుద్ధిని ప్రతి కేజీ వరి విత్తనానికి 8 నుంచి 10 గ్రాములు సుడోమోనాస్ కలిపి చేయాలన్నారు. దీని ద్వారా మొక్క కు ఒక నెల వరకు మచ్చ, అగ్గి తెగులు ఇతర రకాల తెగుళ్లు రాకుండా ఉంటాయన్నారు. వరి నాటిన తర్వాత లింగాకర్షణ బుట్టలు అక్కడక్కడ ఆరు లేదా ఏడు ఉంచితే వాటి యందు పైరులోని రకరకాల పురుగులు అందులో పడుతాయి అని మనం వాటిని గమనించుట ద్వారా ఏ మందు ఎప్పుడు ఎంత మోతాదులో పిచికారి చేయాలో తేలిపోతుందన్నారు. అనవసరంగా వివిధ రకాల మందులు మోతాదుకు మించి పిచికారి చేయకుండా ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. వరిలో కలుపు నివారణ కోసం అనేక రకాల కలుపు మందులు ఉన్నాయని వాటిని వినియోగిస్తే కూలీల ఖర్చు తగ్గుతుంది అన్నారు. జీవామృత లను క్రిమిసంహారక మందుల కు బదులు ఉపయోగించుకోవాలన్నారు. దీని ద్వారా కూడా పెట్టుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడితే ఖర్చు తగ్గడంతో పాటు పంటకు చీడపీడలు రాకుండా ఉండడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది అన్నారు. భూసారం పెరిగి దిగుబడి పెరగడంతో పాటు రైతులకు లాభాలు వస్తాయని నాగేశ్వర్ రెడ్డి సూచించారు. రైతులు వరి నాటిన 30 రోజుల తర్వాత కూడా విరివిగా 20 20 0 13 రసాయనిక ఎరువును విచ్చలవిడిగా వెదజల్లుతున్నారని దీనివల్ల పెట్టుబడి పెరుగుతుంది కానీ ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. పలు దఫాలుగా యూరియా మరియు ఫాటోస్ వేయడం వల్ల పిలకలు వృద్ధి చెందడంతో పాటు పొట్ట దశలో వెన్ను అభివృద్ధి చెందడంతో పాటు వెన్ను విరిచిన తర్వాత గింజ నాణ్యత పెరుగుతుందన్నారు. మొక్క కూడా రోగ నిరోధక శక్తి పెరిగి చీడపీడల నుండి రక్షించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మరియు గ్రామ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ చంద్రశేఖర్ రైతులు శేషయ్య కిట్టు నాగిశెట్టి మహానంది సుంకన్న శ్రీనివాసులు వెంకటేశ్వర్లు వెంకటసుబ్బయ్య తదితర ఇతర రైతులు పాల్గొన్నారు



# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.

**-గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జరిగినటివే.**

**-ప్రతి గ్రామంలో గుంతలు పన్న రోడ్లు మురికి కాలువలు జగన్ ప్రభుత్వంలో కనిపిస్తున్నాయి.**

**-వ్యవసాయ బోర్లకు మీటర్లు రైతుల మెడలకు ఉరితారులే**

అంధ్రప్రగతి ఓర్వకల్ ఆగస్టు11:

ఉయ్యాలవాడ గ్రామం నందు 100 మంది యువత పార్టీలోకి చేరిక వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, కేంద్రం లో మోడీ ప్రభుత్వం రాష్ట్రములో జగన్ ప్రభుత్వా%శీ% రైతు దుష్మన్, వ్యతిరేక ప్రభుత్వంగా పనిచేయడం చాలా దురదృష్టకరమని.

కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.

శుక్రవారం ఓర్వకల్లు మండలంలో ఉయ్యాలవాడ గ్రామంలో మన ఊరికి మన గడపకి మన కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందించాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గ్రామాల అభివృద్ధి చెందాయి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడే జరిగిందేనని ఈరోజు ఏ గ్రామానికి వెళ్ళిన గుంతల రోడ్లు మురికి కాలువలు దర్శనమిస్తున్నాయని అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ గ్రామానికి సర్పంచే అన్ని అధికారాలు ఉండేవి గ్రామానికి వచ్చిన నిధులను కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు

ఇప్పుడే జగన్ ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో వ్యవసాయ మోటర్లకు పంపుసెట్లకు మీటర్లుబిగించింది..

త్వరలో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వ్యవసాయ మోటార్లు పంపుసెట్లు మీటర్లు బిగించడం కార్యక్రమాన్ని ప్రారంభించింది..

రాష్ట్రంలో దాదాపు18.50 లక్షల మీటర్లు ఉన్నాయి...



దాదాపు రాయలసీమ జిల్లాల్లోని 12. లక్షల వ్యవసాయ మోటర్లు పంపు సెట్లు ఉన్నాయి..

వ్యవసాయ మీటర్లు రైతుల మెడలకు ఉరితార్లు బిగించడమే ఇది ఉచిత విద్యుత్తు పథకం ఎత్తివేసే విధానమని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం.. దుర్మార్గమన్నారు...

కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మీటర్లు తొలగిస్తుంది.అని లక్ష్మీ నరసింహ యాదవ్ తెలిపారు..

కాంగ్రెస్ అధికారం లోకి వస్తే "ఆరు" లక్షల రూపాయలు వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుంది.అన్నారు..

ఐదు వందల రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా. చేస్తుందని. నిరుపేదలకు నెలకు 6000 చొప్పున సంవత్సరానికి 72 వేల రూపాయలు న్యాయ పథకం కింద అందిస్తామని.

ప్రతి పేదవారికి ఇల్లు స్థలం భూమి ఇస్తామని .

ప్రత్యేక హొదా పైన మొదటి సంతకం అని రాయలసీమ ఉత్తరాంధ్ర బుందేల?ండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని వీటి వల్ల నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు.

ఉయ్యాలవాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో దాదాపు 50 మంది చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి , జిల్లా మైనారిటీ అధ్యక్షులు పఠాన్ హబైబ్ ఖాన్ గారు, పాణ్యం నియోజకవర్గం కో ఆర్డినేటర్ సాంబశివుడు ,జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు నాగలింగాం, బీసీ సెల్ స్టేట్ కో ఆర్డినేటర్ నాగరాజు , ఓర్వకల్ మండల అధ్యక్షుడు వెంకట నాయుడు ,కర్నూలు జిల్లా నాయకులు షేక్ ఎజాజ్, సుబ్రమణ్యం , ఉయ్యాలవాడ గ్రామం నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ గ్రామం నందు పార్టీలోకి వచ్చిన వారు

రఘు , శ్రీనాథ్ , శైక్షవలి , మధు మరియు మిగతా నాయకులు పార్టీలోకి చేరిక అయ్యారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి...

**- విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం..**

**- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు..- ఉత్సాహంగా ప్రారంభమైన 'ఆట పోటీలు'..**

**- పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన:-- పాఠశాల ప్రిన్సిపల్ యు. మహేందర్**







అయిజ:-జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు పాఠశాల మైదానంలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, మరియు ఇతర పోటీలు నిర్వహించారు...ఈ పోటీలను పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో కలిసి ప్రిన్సిపల్ యు.మహేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు....ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... నేటి సమాజం లో పిల్లలు కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని, దానివల్ల మానసిక ప్రశాంతత ఉండడం లేదన్నారు. ఆటలతో శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులకు క్రీడలు, క్రీడా మైదానాల ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు.క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులు పాఠశాల స్థాయిలో క్రీడల్లో రాణించి, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుంటున్నామని తెలిపారు . విద్యార్థులందరూ పోటీలలో దెబ్బలను తగిలించుకోకుండా ఆడాలని సూచించారు..విద్యార్థులు అందరూ క్రీడల్లో గెలుపు, ఓటములను సమానం గా స్వీకరించాలన్నారు.అంతకముందు, ప్రిన్సిపాల్ పోటీలను ప్రారంభించి కొద్దిసేపు విద్యార్థులతో పాటు కబడ్డీ ఆడి,క్రీడల్లో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు...ఈ కార్యక్రమంలో %ఎ వీ%. వెంకటేష్, ప్రతాప్,మాధవి,%ూజు% లు. శ్యామ్,శివ రాజ్, మరియు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు....

# పేదరిక ప్రజల గోస తెలిసిన పార్టీ కాంగ్రెస్ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ...

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్దకల్ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు...**

: గద్వాల.

గద్వాల పట్టణంలోని జెడ్పి చైర్ పర్సన్ నివాసంలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఉప సర్పంచ్ సీకిల మల్దకల్, వార్డ్ మెంబర్ చిన్న కిష్టన్న అధ్వర్యంలో మల్దకల్ మండల కేంద్రం నుంచి గద్వాల కు బారీ ఎత్తున 600 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యకర్తలతో వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు...ఉప సర్పంచ్ సీక్కిల మల్దకల్, వార్డ్ సభ్యులు చిన్న కిష్టన్న,నాగేష్ తో పాటు మాజీ వార్డ్ సభ్యులు గోవింద్, జయనందం,కోండపకు ఏస్సేవు,దుబ్బన్న,నంటేన్న,నిమ్మకాయల మున్నెప్ప,ఎరుపుల గోవింద్,గ్రామ మహిళలు, కార్యకర్తలు,నాయకులను జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ పేద,నిరుపేద ప్రజల కష్టాలు తెలిసిన పార్టీ, ప్రజా శ్రేయస్కర పార్టీని అధికారంలోకి తీసుకు రావాలనే లక్ష్యంతో వివిధ గ్రామాల నుండి బారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారాన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు,500 లకు గ్యాస్, పింఛన్లు,సబ్సిడీ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, మల్లేందొడ్డి మద్దిలేట్టి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మధు, అనంతపురం రాముడు,మల్దకల్ గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు....



# గ్రామాలే పట్టుగొమ్మలు..

**దశాబ్దాలుగా తండాలను ఎవరూ పట్టించుకోలే...**

**తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్ దే..**

**బాలానగర్ మండలం బోడగుట్టతండాలో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.**

బాలనగర్:

దశాబ్దాలుగా తండాలను పట్టించుకున్న నాయకులుగాని పార్టీలుగాని ఏవి లేవని, తండాలను కూడా అభివృద్ధి చేయాలని గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బాలానగర్ మండలం బోడగుట్ట తండాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు.బోడగుట్ట తండాలో నూతన పంచాయతీ భవనాన్ని, అంగన్వాడి భవనాన్ని, తెలంగాణ క్రీడా ప్రాంగణం, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తండాలను పంచాయతీలు చేయడంతోనే నేడు తాండలు అభివృద్ధి బాట పట్టాయని, మిషన్ భగీరథతో తాగునీటితో పాటు రహదారులను అభివృద్ధి చేయడంతో రవాణా వ్యవస్థ కూడా మెరుగైందన్నారు. గతానికి ఇప్పటికీ జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని, పనిచేసే ప్రభుత్వం వెన్నంటే ఉండాలని ప్రజలను కోరారు.

# కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్



కొడంగల్:

-కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు.. త్వరలోనే పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా నేరుగా కాలువల సాకరంతో చెరువులు, బోరు బావులు నిండుతాయని, మన నియోజకవర్గ రైతులకు పెద్దయెత్తున లబ్ధి ఉంటుందని ఆయన అన్నారుఅదే విధంగా కోస్గి మున్సిపల్ లో ఏర్పాటు అవుతున్న గవర్నమెంట్ .హాస్పిటల్ త్వరలోనే ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు, మరికొన్ని నిధులతో కొడంగల్ నియోజకవర్గం వివిధ మండలాల్లో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు..

# ఇంటింటికీ వెళ్లి Ncd మందులను తనకీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ



గద్వాల రూరల్:-

జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధికారి డాక్టర్ శశికళ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న శెట్టి ఆత్మకూరు గ్రామము హెల్త్ వెల్నెస్ సెంటర్ను సందర్శించి.. గ్రామంలో వాడుతున్న.. బీపీ షుగర్ మరియు కాంబినేషన్‌లి మందులు వాడుతున్న వారి ఇండ్లకు వెళ్లి వాడుతున్న మందులు మరియు ఆరోగ్య సమస్యలను అడిగితెలుసుకున్నారు .. ప్రతి నెల ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పరీక్షల అనంతరం మందులు ఇస్తున్నారని మందులు మంచిగా పని చేస్తున్నాయని మేడం గారికి తెలిపారు.. ఏ ఇంటికి వెళ్లిన ఇదే విధంగా సమాధానం తెలిపారు.... తెలంగాణ ప్రభుత్వం కొత్తగా కామినేషన్‌లి లిమందులు వచ్చాయని విడివిడిగా ఎవరు రాదని తెలిపారు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో నెల నెల పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని లితెలిపారు

జిల్లాకు వచ్చిన మందుల వివరాలు

1.. టెల్మీసర్టెన్ 40%ఎస్త్ర% మరియులి లిహైడ్రోక్లోరోథైసైడ్..12.5%ఎస్త్ర.....1,55,440.

%2.. మెట్ఫర్మీన్..500%ఎస్త్ర%..౦ గ్లిమీప్రైడ్...64,000.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాంబినేషన్ మందులు పంపినది. 1...68,000

2..56,500 మిగిలిన మందులు జిల్లాలో ఉన్నాయని డిపిసి శ్యాంసుందర్ సార్ గారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డిపిసి శ్యాంసుందర్,మక్సూద్.. శెట్టి ఆత్మకూరు సిబ్బంది ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు